విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 15 సెప్టెంబరు, 2024. 4 పేజీలు

పేదల బియ్యం పురుగులపాలు

విశాలాంధ్ర-ఉదయగిరి: పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే రేషన్ బియ్యం పురుగుల పాలయ్యాయి. వివరాలకెళితే ఉదయగిరి పట్టణం ప్రభుత్వ సివిల్ సప్లై గోదాములు విద్యుత్ కార్యాలయం సమీపంలో ఉన్నాయి. ఆ గూడెంలోసుమారు 100 బస్తాలు బియ్యం పురుగులు పట్టి పూర్తిగా పాడయ్యాయి. సంబంధిత అధికారులు బియ్యం పాడవకుండా చూడాల్సిన బాధ్యత విస్మరించారు. వేలాది రూపాయలు విలువ కలిగిన బియ్యం పేదలకు పంచకుండా ఇలా పాడవ్వడానికి కారణమైన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నియోజకవర్గాన్ని ఇండస్ట్రీయల్ హబ్‌గా మారుస్తాం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కోవూరు నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలుకల్పించడమే తన లక్ష్యమన్నారు.ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి సహకారంతో విపిఆర్ కన్వెన్షన్లో నిర్వహించిన మెగామేళలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్బంగా నా వెంట నడిచి తొలి ఓటు తనకే వేసి తన విజయానికి కృషి చేసిన యువతకు అండగా వుండాలన్న ఉద్దేశంతోఈ జాబ్ మేళ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆశించిన దానికన్నా ఎక్కువ మంది జాబ్ మేళా రావడం నిరుద్యోగ సమస్య త్రీవతకు అద్దం పడుతుందన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశం రాని వారు నిరుత్సాహ పదాల్సిన అవసరం లేదని విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఒప్పించి కోవూరు ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్ గామారుస్తానన్నారు.కోవూరు ప్రాంత యువతకు ఉపాధి కల్పనకు ముందుకొచ్చి జాబ్ మేళాలో భాగస్వాములైన వివిధ కంపెనీ ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసియువతకుశిక్షణయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాబ్ మేళాకాన్సెల్టెంట్సిఇఒఅనూష, శ్రీసిటి సిఇఒశ్రీనివాసులు రెడ్డి, టాటా స్ట్రైక్ ప్రతినిధి గణేష్, టెక్ మహేంద్ర హెచ్ ఆర్ జగన్, ట్యాగ్ ప్రతినిధి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సంయుక్త నృత్యకళా నిలయానికి బీదా మస్తాన్ రావు విరాళం

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం తుఫాన్‌నగర్లో నాట్య గురువు గంగపట్నం లిఖిత నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళా నిలయం అద్దెకు 30 వేల రూపాయలను మాజీ రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు వారి యొక్క బి ఎం ఆర్ ట్రస్ట్ ద్వారా సంయుక్త నృత్య కళా నిలయానికి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళా నిలయానికి అవసరమైన అద్దెను చెల్లిస్తామని బి ఎం ఆర్ గతంలో హామీ ఇచ్చారని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం రెండు సంవత్సరాలుగా సంయుక్త నృత్య కళా నిలయానికి అద్దె కడుతూ ఉండారని తెలిపారు.దానిలో భాగంగానే నేడు తమ యొక్క నృత్య కళా నిలయానికి 30 వేల రూపాయలు విరాళం అందజేశారని తెలిపారు.సంయుక్త నృత్య కళా నిలయానికి అవసరమైన బిల్డింగ్ నిర్మించే వరకు అద్దె చెల్లిస్తానని తెలిపిన మంచి మనసున్న మహరాజు,నా ప్రాణ దాత,మా ఆరాధ్య దైవంగా భావించే బీదా మస్తాన్ రావుకి ఋణపడి ఉంటామని తెలిపారు.

జైలు జీవితం అనంతరం

సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి: మహిళా కమిషన్ చైర్ పర్సన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఖైదీలందరూ జైలు జీవితం గడిపిన అనంతరం సమాజంలో సత్ర్పవర్తనతో జీవించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జలవెంకటలక్ష్మిపిలుపునిచ్చారు. శనివారంనెల్లూరు నగరం బుజబుజ నెల్లూరు లోని కేంద్ర కారాగారాన్ని ఆమె సందర్శించారు. ఆమె వెంట రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రటరీ వసంత బాల, లీగల్ అడ్వైజర్ పూజిత యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా మహిళా ఖైదీల యోగ క్షేమాలను, వారికి కల్పిస్తున్న వసతి సౌకర్యాలను చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. జైలులో వంటగది, స్టోర్ రూమ్, వైద్యశాలను ఆమె పరిశీలించారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను చైర్పర్సన్కు జైలు సూపరింటెండెంట్ రాజారావు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జైళ్లల్లో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇందులో భాగంగా నెల్లూరు కేంద్ర కారాగారాన్ని సందర్శించినట్లు చెప్పారు. జైళ్లల్లో తాము పరిశీలించిన అంశాలపై మహిళా కమిషన్‌కు నివేదికను అందజేస్తామన్నారు. నెల్లూరు సెంట్రల్జైలులో అన్నిసౌకర్యాలు బాగున్నాయన్నారు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థ అత్యంత ప్రధానమైనదని, మహిళలు విచక్షణ కోల్పోయి చేస్తున్న తప్పుల వల్ల పరివర్తన చెందినా ఏళ్ల తరబడి జైలులో మగ్గిపోతూ ఉన్నారని, వారి కుటుంబ జీవితం చిన్నా భిన్నమైపోతుందన్నారు.అలాంటివారు శిక్ష అనుభవించిన తర్వాత కూడా స్వశక్తితో జీవించేలా జైలులోవృత్తిశిక్షణాకార్యక్రమాలను నేర్పిస్తున్నారని చెప్పారు. మహిళా కమిషన్ కూడా వీరికి తోడ్పాటు గా ఉండేలా కృషి చేస్తుందని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు ఆమె చెప్పారు. నెల్లూరు జైల్లోఅన్ని వసతి సౌకర్యాలను బాగా కల్పిస్తున్నారని,ఖైదీల్లో మానసిక పరివర్తన కలిగేలా యోగా, ధ్యానం చేసుకునే సమావేశహాలు, ఆధ్యాత్మిక, విజ్ఞానవం తమైన పుస్తకాలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయం, ఎటు చూసినా పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం పట్లజైలు అధికారులను ఆమె అభినందించారు. మహిళలకు న్యాయసేవ అధికార సంస్థ ద్వారా సత్వర న్యాయ సహాయందేలా చూడాలని ఆమె జైలు అధికారులకు సూచించారు. జైలులో తాము పరిశీలించిన అంశాలను జాతీయ మహిళా కమిషన్ కు నివేదిస్తామని, ఖైదీల సంక్షేమానికి మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని ఆమె చెప్పారు. ఖైదీలతో మమేకమైన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి వివిధ అంశాల పట్లమహిళా ఖైదీలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.జైలులో ఎలా చూసుకుంటున్నారు, ఆహారం బాగుందా, వైద్య సేవలు అందిస్తున్నారాఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలచేసిన తప్పులు సరిదిద్దుకొని శిక్ష అనుభవిస్తున్న సమయంలో పరివర్తన చెంది మంచిగా, సాటి మానవులను ప్రేమిస్తూ సమాజ హితమైన జీవితాన్నిజీవించాలని ఉద్బోధించారు.తప్పులు చేసి జైలులో శిక్ష అనుభవించడం వల్లకుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైఆ కుటుంబాలు దీనస్థితిలో ఉంటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కూడా సమాజాన్ని, తమ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిగా జీవించాలని సూచించారు. జైలు జీవితాన్ని శిక్షగా భావించకుండా మార్పు కోసం వినియోగించుకోవాలని సూచించారు.తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన స్టాల్ ను ఆమె పరిశీలించారు. చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లు,ఆకుకూరలతోపౌష్టికాహార స్టాల్ చాలా బాగుందని ఆమె కితాబిచ్చారు. ఈ సందర్భంగా మహిళాఖైదీల ప్రాంగణంలోమొక్కనునాటారు అనంతరం నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో పలువురు మహిళలు తమ సమస్యలపై మహిళా కమిషన్ చైర్ పర్సన్ కువినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాజారావు, అడిషనల్ సూపరింటెండెంట్ మహేష్ బాబు, డి.ఎస్.పి సాయి ప్రవీణ్, డిప్యూటీ జైలర్ కన్యాకుమారి, ఐసిడిఎస్ పిడి హేనా

ఏలేరు వరద ముమ్మాటికీ జగన్ మేడ్ మిస్టేక్: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జగనమోహన్రెడ్డి ప్రవర్తన చూస్తుంటే పిచ్చి ముదిరి పాకాన పడినట్టోంది. నిరంతరం వరద బాధితుల మధ్యే ఉన్న సీఎం చంద్రబాబు నాయుడిని జగన్మోహన్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. నెల్లూరులో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మొన్న కురిసిన భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్ కుభారీగా వరద పోటెత్తి పొలాలు ముంపునకు గురయ్యాయి. చింతపల్లి, వై.రామవరం, కేడీపేట ప్రాంతాల్లో ఒక్కరోజు కురిసిన 15 సెంమీ వర్షంతో ఊహించని స్థాయిలో వరద వచ్చింది47 వేల క్యూసెక్కుల వరద ప్రవాహంతో పంటలుమునిగి రైతులు నష్టపోయారు. మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ప్రజలకు ముప్పు లేకుండా కాపాడారు. 2003లో 42 వేల క్యూసెక్కుల ప్రవాహానికి ఏలేరు రిజర్వాయర్ కింద పొలాలు మొత్తం మునిగి పోయాయి 2020లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో17 వేల క్యూసెక్కుల ప్రవాహానికే కాకినాడ వరకు మునిగి పోయింది. ఇప్పుడు47వేల క్యూసెక్కుల ప్రవాహం వచ్చినా నష్టపరిధిని తగ్గించడంలో ప్రభుత్వంచాలా వరకు సఫలమైంది. వరదబాధితులను పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి టపాసులు కాల్చుకుంటూ,ముద్దులుపెట్టుకుంటూ,చేతులూపుకుంటూ వెళ్లడంహాస్యాస్పదం.ఏలేరు వరద మాన్ మేడ్ మిస్టేక్ అని జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. అది ముమ్మాటికీ మాన్ మేడ్ మిస్టేకే.ఆ మాన్ జగన్మోహన్ రెడ్డేఅది జగన్ మేడ్ మిస్టేకే.

2లో

జగన్ మేడ్ తప్పిదమే : సోమిరెడ్డి

(మొదటి పేజి తరువాయి) ఏలేరు వరదకు కారణమైన కాలువలో ప్రవాహ స్థాయిని 10 వేల క్యూసెక్కుల నుంచి 70 వేల క్యూసెక్కులకు పెంచేందుకు 2019లో మా ప్రభుత్వం 292 కోట్లు పనులకు టెండర్లు పిలిచింది.టెండర్ ప్రక్రియ పూర్తయిపనులు మొదలు పెట్టే సమయంలో ప్రభుత్వం మారి వైసీపీ అధికారంలోకి వచ్చింది. వైసీపీ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలువ ఆధునీకరణ పనులను మూలన పెట్టేశారు. ఐదేళ్ల పాలనలో ఆకాలువ పనుల జోలికే పోలేదు. ఇదే జగన్మోహన్ రెడ్డి చేసిన మిస్టేక్. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని రాజకీయం చేసే జగన్మోహన్ రెడ్డికి క్యూసెక్, టీఎంసీ,ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లోకు తేడా తెలియదు. వరద బాధితులను పరామర్శించడం కూడా చేతకాని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి దోచుకునే అవకాశంలేకుండా పోయిందని కుట్రపూరిత రాజకీయాలు మొదలు పెట్టాడు. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి, కూటమికి 164 సీట్లు ఇస్తే ఆయనకు రాష్ట్రపతి పాలన కావాలంట. అర్జెంటుగా ఆయన సీఎం సీటులో కూర్చోవాలని కలలు కంటూ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి పాలనలోకీలక శాఖలైన ఇరిగేషన్,వ్యవసాయాన్నిమూతేశారు 2014-19 మధ్య మా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విభజన కారణంగా ఆర్థిక కష్టాలున్నప్పటికీ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.63 వేల కోట్లు ఖర్చుపెట్టాం. 2019-24 మధ్య అదే స్థాయిలో పనులు జరగాలంటే పెరిగిన ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం 80వేల కోట్లు ఖర్చు పెట్టాలి. కానీ వైసీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం20 వేల కోట్లే.ఆ నిధుల విషయంలో కూడా కోస్తా ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పెద్దిరెడ్డి, చిన్నిరెడ్డితో పాటు ఆ రెడ్డి. ఈరెడ్డిల ప్రయోజనాల కోసం వాళ్లు కోరిన జిల్లాల్లో, వారికే ఇచ్చిఆనిధులనుకూడా రైతులకు ఉపయోగపడకుండా చేశారు. ఆప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖమంత్రి రికార్డింగ్ డాన్సులు, స్టెప్పులకు పరిమితమయ్యారు. సీఎం పబ్జీ ఆటతో గడిపేశారు. ఇకఇరిగేషన్ శాఖ నుపట్టించుకునేదెవరు ఏలేరు రిజర్వాయర్ పై నిరంతరం పర్యవేక్షణ జరిపి నష్టనివారణ చేసిన ఇంజనీరింగ్ అధికారులను అభినందించాల్సింది పోయి విమర్శించడంఆయననైజానికి నిదర్శనం ఇన్ని దుర్మార్గాలు చేసినజగన్మోహన్ రెడ్డిఇప్పుడు మా నాయకుడు నారాచంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. విజయవాడకువెళ్లి చంద్రబాబు నాయుడిపై ఆరోపణలు చేస్తాడు. ఏలేరుకు పోయి కూడా చంద్రబాబు నాయుడినే తిడతాడు ఊహించని వరదలతో రెండు రాష్ట్రాలు మునిగి పోతే జగన్మోహన్రెడ్డి వ్యవహరించడం దురదృష్టకరం.వరదల సమయంలో ప్రజలకు అండగా నిలవడంలో చంద్రబాబు నాయుడు రోల్ మోడల్‌గా నిలిచారని ఈ దేశమంతా చర్చించు కుంటోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు రోజుల తరబడి పొర్లుకట్టలపైనేఉండి నష్ట నివారణ చర్యలు చేపట్టారు .ఐదేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ ను వదిలి బయటకురాని జగన్మోహన్ రెడ్డి 13 కేసులతో లక్షల కోట్లుదోచుకోవడంలో రోల్మోడల్ గానిలిచాడు. అని సోమిరెడ్డి విమర్శించారు.

పివిఆర్ చౌదరి మృతికి ప్రగాఢ సంతాపం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: సిపిఐ ఉద్యమకారుడు విద్యార్థి ఉద్యమం నుండి తుది శ్వాస వరకు నిరంతరం పేద బలహీన కార్మిక కర్షక రైతు కూలీల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ పరిటాల వెంకట రమణయ్య చౌదరి మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి మాధవరావు ఒక ప్రకటన ద్వారా ప్రగాఢ సంతాపం తెలిపారు మూడు దశాబ్దాల పైగా ఎర్రజెండా ఉద్యమాల్లో ఆయన శక్తివంచన లేకుండా ఉద్యమాలు నిర్వహించే నిరంతరం పార్టీ నిబద్ధతతో సిపిఐ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు తీవ్రంగా శ్రమించారని అన్నారు విద్యార్థి యువజన సంఘ ఉద్యమాల్లో మాకు ఎంతో స్ఫూర్తినిచ్చిన ఆయన అకస్మాత్తుగా మృతి చెందటం బాధాకరమని పార్టీ ఉద్యమాలకు తీరని లోటని అన్నారు

సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలో కేఫ్ సెంటర్ వద్ద స్థానిక సిపిఎం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన ఏచూరి సంతాపసభలో స్థానిక పార్టీ నాయకులు నివాళులరపించ్చారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు మంగల పుల్లయ్య పూలమాలవేయగా పార్టీ సభ్యులు,సానుభూతి పరులు పూలు వేసి ఘనంగా నివాళులులర్పించారు . ఈ సందర్భంగా మంగల పుల్లయ్య,స్థానిక సిపిఎం పార్టీ కమిటి సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు,గాడి సుధాకర్ ఏచురి పోరాట విజయాలపై కొనియాడారు . ఆయన మరణం వలన సిపిఎం పార్టీతో పాటు దేశంలో ఉండే ప్రజాతంత్ర ఉద్యమానికి మరియు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమనికి తీరని లోటని అన్నారు.దేశంలో ఉండే అన్ని పార్టీల రాజకీయాల పార్టీల నుండి గౌరవం పొందిన గొప్పనాయకుడు ఏచూరి అని తాను నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజలు,కార్మికులు, కష్టజీవుల కోసం పని చేసి తన మరణాంతరం కూడా దేశం కోసం తన శరీరం కూడా ఉపయోగపడాలని ఐయమ్స్ మెడికల్ కళాశాల లో జరిగే వైద్య పరీక్షల ఇచ్చిన నాయకుడు ఏచూరి.సీతారాం ఏచూరి చూపిన ఎర్ర బాటలో నడుస్తూ వారి ఆశయాలు అయిన సోషలిస్టు సమాజం కోసం జరిగే పోరాటం లో ముందు ఉండి కొనసాగిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, పార్టీ మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్ రాటకొండ పెంచల నాయుడు జక్రయ్య ఫక్రూసా తదితరులు పాల్గొన్నారు .

సీతారాం ఏచూరికి సిపిఎం ఘన నివాళులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: శనివారం వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెం గ్రామంలో కార్మికవర్గ పక్షపాతి, పేద ప్రజల ఆశాజ్యోతి సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరిగారి సంస్మరణ సభ జరిగింది. కామ్రేడ్ ఏచూరి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి మాదాల రమణయ్య పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సభ లో సిపిఎం వలేటివారిపాలెం మండల ఇన్చార్జి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. కుమార్ మాట్లాడుతూ దోపిడీకి గురయ్యే ప్రజల సంక్షేమానికి కట్టుబడిన నేత సీతారాం ఏచూరి అని ఆయన అన్నారు. విద్యార్థి నాయకుడిగా, పార్లమెంటు సభ్యుడుగా, అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు పార్లమెంట్ లో, ప్రజాపక్షంలో కార్మిక వర్గం,అనగారిన వర్గాలు, పేద ప్రజలు, రైతాంగం సమస్యల పైన తన గళాన్ని సమర్థవంతంగా వినిపించారని తెలిపారు. కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను, అవినీతి కుంభకోణాలను వెలికి తీయటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. తన జీవితాంతం సోషలిజం విలువలు ఆదర్శాలకే ఆయన కట్టుబడ్డారని తెలిపారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా, జాతీయంగా, అంతర్జాతీయంగా సోషలిజాన్ని పరిరక్షించేందుకు సైద్ధాంతిక పోరాటాన్ని నిర్వహించేందుకు ఆయన నాయకత్వం వహించారని పేర్కొన్నారు. వివిధ భాషలలో ఆయనఅద్భుతంగా మాట్లాడేవారని పేర్కొన్నారు. మేధావులతో ఎలా మాట్లాడుతారో, సామాన్య ప్రజలు, కార్మికులతో అలా మాట్లాడటం ఆయన సొంతమని పేర్కొన్నారు. ఏచూరి మార్గాన్ని అనుసరించి,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే ఆయనకి ఇచ్చే ఘనమైన నివాళిఅని అన్నారు. ఈ సభలో కెవిపిఎస్ జిల్లా నాయకులు గుండ్ల తోటి మాధవమూర్తి మాట్లాడారు. ఈ సభలో వలేటివారిపాలెం శాఖ కార్యదర్శి మాదాల రమణయ్య, పోకూరు శాఖ కార్యదర్శి దువ్వూరి జాన్, తో పాటు గ్రామస్తులు మానికొండ రమణయ్య, డేగా మాలకొండయ్య,దేవరాల నరసింహారావు, చింతలపూడి శీను, వీరభద్రుని వెంకట నరసింహం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో పలు గ్రామాలలోని వీధులలో వినాయక విగ్రహాల వద్ద పూజలు, ప్రధాన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. శనివారం మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ కేంద్రంలోని దిబ్బలమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద గ్రామస్తులు, దాతలు ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఉభయకర్తలుగా పసల రమణయ్య, భార్య భువనేశ్వరి, కుమారుడు కిరణ్ కుమార్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పలుచోట్ల గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ చేపట్టే కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగే విధంగా ఆ పార్వతీ తనయుడు గణపతి ప్రతి ఒక్కరిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, అట్టిపాటి సురేష్, నాటారి నాగేంద్రబాబు, దాసరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 17 నుంచి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలో ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు జరుగుతాయని స్థానిక ఎంపీడీవో డి ఈశ్వరమ్మ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. స్వచ్ఛహిత కార్యక్రమం నిర్వహణకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. 17 గ్రామ పంచాయతీలకు ఇన్చార్జిలను నియమించామన్నారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు.

గోట్లపాలెంలో పౌష్టికాహార వారోత్సవాలు

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం గొట్లపాలెంలో అంగన్వాడి కేంద్రంలో శనివారం పౌస్టికాహార వారోత్సవాలు అంగన్వాడి వర్కర్ పోసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కువ పోషకాలు విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే తల్లితో పాటు బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు. అనంతరం గర్భవతులు గర్భవ తులకు పిల్లలకు ఇముజేషన్ ఇచ్చారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త: వసుంధర, ఏఎన్ఎం కనకదుర్గమ్మ ,ఆషా వర్కర్ స్వాతి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: హీఫర్ ఇంటర్నేషనల్, సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా పశుసంవర్ధకశాఖ వారి సహకారం తో ఈ పశువైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు, మందులు, మినరల్ మిక్చర్స్, కాల్షియం, లివర్ టానిక్స్, నట్టల మందులు పంపిణీ చేయడం జరిగింది.మొత్తం 51 మంది రైతులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులు, గ్రామ పెద్దలు, పశుసంవర్ధక శాక అధికారులు డాక్టర్ నాగామణి, ఉపసంచా లకులు నెల్లూరు డివిజన్‌బీ డాక్టర్. నిర్మల సహాయ సంచాలకులు, ముతుకూరు,పశువుల డాక్టర్లు గోవర్ధన్, రాజ్యలక్ష్మీ, సరితా, శివశంకర్ రెడ్డి సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అధికారులు అశిష్, స్టేర్స్ హెడ్‌బీ రూపేష్, స్టోర్స్ డిపార్టుమెంట్ హైఫర్ ఇంటర్నేషనల్ అధికారులు డాక్టర్ గణేష్ మరియు నిపుణుల సహకారంతో శిబిరం విజయవంతంగా పూర్తయింది. ఈ పశువైద్య శిబిరం నందు పెద్ద పశివులు 412, సన్న జీవాలు 137, కోళ్లు 1321 వాటికి ఉచితముగా మందులు అందించారు.

గిరిజనులకు అన్నదానం

విశాలాంధ్ర-కావాలి: నేడు కావలి పట్టణం పోలేపల్లి.శ్రీధర్ కుమార్ జ్ఞాపకార్థంగా వారి సతీమణి శైలజ కుమారుడు కుషల్ జయంత్ సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బుడంగుంట గిరిజనులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలతో పాటు వారి కుటుంబ సభ్యులు, సుందర్ రావు, రాపూరి.హరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాత శైలజకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు. అలాగే పోలేపల్లి.శ్రీధర్ కుమార్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

జమాతే హిందీ కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పోలీస్ స్టేషన్లో జమాతే ఇస్లామి హింద్ మహిళ విభాగం కరపత్రాలు స్థానిక ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి శనివారం ఆవిష్కరిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతికతను పెంపొందిం చుటకు పోలీసులతోపాటు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాదియా,సన, ఆమీరా,వసీమ,అఖ్తర్, రుక్సానా పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం టీచర్స్ గ్రూప్ విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు టీచర్స్ గ్రూప్ సభ్యులైన పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు కలిసి 2.25 లక్షల రూపాయల విరాళాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి శనివారం చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఎంతోమంది విరాళాలు ఇస్తున్నారని అన్నారు. వరద బాధితులు త్వరగా కోలుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రమిస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన వివిధ శాఖల ఉద్యోగులు, కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు రేయింబవళ్ళు ఎంతో కష్టపడి బాధితులకు సేవలు అందించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు. బాధితులకు బాసటగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ తమకు తోచినంతలో సహాయం చేయాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తోటి వారికోసం మనం ఎంత సేవ చేస్తే, దేవుడు కూడా మనకు మేలు చేస్తాడని అన్నారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లపనేని శ్రీను, దామా కొండపనాయుడు, ఏలూరి చినబ్రహ్మయ్య, ఆరెబోయిన వెంకటేశ్వర్లు, గొర్రెపాటి మధు, వలేటి రవి, ఉన్నం వెంకటరావు, పాలకీర్తి వెంకయ్య, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగి దామా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓవెల్ కళాశాలలో సైన్స్ ఇగ్నైస్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరులోని ఓవెల్ జూనియర్ కళాశాలలో శనివారం ఓవెల్ సైన్స్ ఇగ్నైస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల సీఎం డి, ప్రిన్సిపాల్ రంగశెట్టి వేణు, సీఈవో ప్రమీల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎండి వంగిశెట్టి వేణు మాట్లాడుతూ విద్యార్థులను శాస్త్ర సాంకేతిక రంగాలలో నిపుణులుగా తయారు చేసేందుకు తమ కళాశాలలో సైన్స్ ఇగ్నైస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఫిజిక్స్ కెమిస్ట్రీ బయాలజీ లకు సంబంధించి 101 నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలు, ఓవెల్ విద్యాసంస్థల జీఎం మహదేవ్, ఎంపీసీ టీమ్ లీడర్ సుధీర్ బాబు, బైపిసి టీమ్ లీడర్ పెద్దన్న, ఏజీఎం గంగాధర్, ఎగ్జిక్యూటివ్ ఇంచార్జ్ విద్య పాల్గొన్నారు

వరద బాధితులకు విరాళం

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం మండలం టిడిపి మండల మాజీ తెలుగుయువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు వరద బాధితులకు 20,000 రూపాయలు చెక్కును ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. శనివారం తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని కలిసి చెక్కును అందజేసి ఉడతా భక్తిగా ఈ సాయాన్ని అందిస్తున్నానని వరద బాధితులకు అందజేయాలని కోరారు.

ఘనంగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వా మి వారికి అభిషేకం, గం.10.30.కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, పండితు లు వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాలతో స్వామి వారి కళ్యా ణమహోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు నేత్రానందంగా దర్శించుకో న్నారు.సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసిం హ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయి ద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైన ది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదల గు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె వి సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్ష నలో నిర్వహించారు. నేటి నుండి జరుగు శ్రీ వార్ల పవిత్రో త్సవాల సందర్భంగా ఆర్జిత సేవలు రద్దుచేసి తిరిగి 19నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె వి సాగర్ బాబు తెలియజేశారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సందర్శించిన కందుకూరు విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు కందుకూరు పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని క్షేత్ర పర్యటనలో భాగంగా సందర్శించారు. ఏదైనా కేసులో ఇరు పార్టీల వారు ఉపశమనం పొందేందుకు జాతీయ న్యాయ సేవలు విభాగం తీసుకొచ్చిన ప్రత్యామ్నాయ కేసుల పరిష్కారాల ప్రక్రియే ఈ లోక్ అదాలత్. జాతీయ స్థాయిలో సంవత్సరానికి నాలుగు సార్లు నిర్వహించే లోక్ అదాలత్ అనేది కక్షిదారుల తమ కేసులను పరిష్కరించుకోవడానికి ఒక సువర్ణ అవకాశం.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కేసుల సరళి, కోర్టు ప్రొసీడింగ్స్, కేసుల రాజీ పద్ధతి, ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయవ్యవస్థ పనితీరుని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భన తమ అవగాహనను పెంచిందని, న్యాయవ్యవస్థలోకి తమను భాగం అయ్యేలా చేయడానికి అవకాశం కల్పించిందని కార్యక్రమానంతరం విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కోటపాటి నరేష్ రాజా, కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజ్ గోపాల్ బాబు పాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసి, విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలను చూసేందుకు అనుమతి ఇచ్చిన లోక్ అదాలత్ చైర్మన్ మరియు సివిల్ జడ్జ్ జె. శోభారాణికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పౌష్టిహారాన్ని సమపాళ్లలో తల్లి బిడ్డకు అందించాలి

విశాలాంధ్ర-మనుబోలు: వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మనుబోలు మండలం చెరుకుమూడి గ్రామ అంగన్వాడి కేంద్రంలో శనివారం పోష్టికాహార మాసోత్సవాలు శనివారం అంగన్వాడీ కార్యకర్త సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని సమపాళ్లల్లో తీసుకోవడం తల్లి బిడ్డలకు శ్రేయస్కరమని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిల్లలకు గర్భవతులకు బాలింతలకు రెండవ శనివారం సందర్భంగా ఇమునిజేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ యమ్ రమణమ్మ, ఆషా గర్భవతులు బాల్యంతులు పాల్గొన్నారు.

వరద బాధితులకు మేము సైతం

విశాలాంధ్ర-అనంతసాగరం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం స్థానిక ఆనంతసాగరం మండల కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యా యులు మేనేజ్మెంట్ రూ 1, 88,500 లు నగదును శనివారం వరదబాధితులకు అండగా మేము సైతం అంటూ మండల విద్యాశాఖాధికారి -2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ అందించారు.ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి చేరేవిధంగా సోమవారం అపస్మా నెల్లూరు వారికి అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం 24వ వార్డు వెంకటేశ్వర నగర్‌లో స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద వినాయకుడిని దర్శించుకున్నారు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు మదిర మధు,పార్టీ నాయకులు వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

భారత్ సేవారత్న అవార్డు అందుకున్న కృష్ణ

విశాలాంధ్ర - అనంతసాగరం : అనంతసాగరం మండలం సోమశిల గ్రామానికి చెందిన అంతిమ తీర్పు రిపోర్టర్ కృష్ణకు భారత సేవారత్న అవార్డు వరించింది. కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరులో శనివారం జాకూర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సముదాయ భవనంలో సోమల రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవ సందర్భంగా చైర్మన్ శివరాజు చేతుల మీదుగా శనివారం విశిష్ట భారత్ సేవా రత్న అవార్డును కృష్ణ అందుకున్నారు. సోమల రాజు ఫౌండేషన్ కు ఆయన ధన్యవాదాలు పేర్కొన్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర -మర్రిపాడు: సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కి మర్రిపాడు లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, ప్రజా సంఘాల నాయకులు సీతారాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ ఏచూరి మరణం ప్రశ్నించే గొంతుక ను కోల్పోయినట్టు చెప్పారు.అంతేకాక వామపక్ష ఉద్యమానికి, కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని తెలిపారు. అంతేకాక ఎర్రజెండా ఉద్యమాలకు అంకితమైపోయారని, ఆయన లేని లోటు వామపక్ష పార్టీలకు తీరని లోటన్నారు. విద్యార్థి ఉద్యమం నుండి అలుపెరగని పోరాటాలు సాగించి యువత ను ప్రోత్సహించే వారని అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవా లన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియూ నాయకులు బత్తలరత్తయ్య, వివిధ పార్టీ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో అత్యవసర వైద్య సేవలు అందిస్తాం

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు మాత్రమే అందిస్తామని వైద్యురాలు ఎం శివ కల్పన తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. పీజీ వైద్య విద్య ఇన్ సర్వీస్ కోటా కుదింపునకు వ్యతిరేకిస్తూ పీహెచ్సీలలో వైద్య సేవలు అందించబోమని తెలిపారు. శు క్రవారం ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో పి. హెచ్.సి వైద్యుల సంఘం పిలుపుమేరకు ఆందోళనలో నిర్వహిస్తున్నామని తెలిపారు రానున్న రోజుల్లో మరింత తీవ్రతరం ఆందోళన చేస్తామని తెలిపారు.

దాదినేడు చెరువు సప్లై ఛానల్‌కు గండ్లు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని చుండి కాకర్ల పాలెం ఎర్ర రెడ్డిపాలెం వలేటివారిపాలెం అమ్మపాలెం ఈ ఐదు గ్రామాలకి దాదినేడు చెరువు ద్వారా సుమారు 500 ఎకరంలు వరకు మాగాణి సాగు చేస్తున్నారు. గత 15 సంవత్సరం నుండి వర్షాలు సక్రమంగా లేక మాగాణి భూములు బీడు భూములుగా మారి కంప చెట్లు పెరిగాయి. ఈ సంవత్సరం సక్రమంగా వర్షాలు పడి దాదనేడు చెరువులోకి నీరు వస్తే పంటలు పండించుకుందామంటే 167 బి సింగరాయ కొండ టూ మాలకొండ హైవే యాజమాన్యం గుడిబోడు కొండ దగ్గర కంకర క్రషని ఏర్పాటు చేశారు. ఈ కంకర క్రషర్ దగ్గరికి టిప్పర్లు రాకపోకలకు సప్లై ఛానల్ పై తూములు వేసి సప్లై ఛానల్ కట్టని తెగ్గొట్టి కట్ట పోశారు. వర్షాలు పడి సప్లై ఛానల్‌కి నీరు వస్తే హైవే వారు పెట్టిన గండి ద్వారా చుండి రైతుల పొలాల మీద పడి చుండి గ్రామంలో కి వరద వచ్చే అవకాశాలు ఉన్నా ఉన్నాయి చెరువులోకి చుక్క నీరు శారదని రైతులు పంట పండించుకోవడానికి ప్రశ్నార్థకంగా మారుతుందని మాలకొండ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెరువు పల్లి మాల్యాద్రి ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే సప్లై ఛానల్‌లో గ్రావెల్ మాఫియా జెసిబితో పెద్ద పెద్ద గుంతలు తీసి సొమ్ము చేసుకుంటున్నారని ఆ గుంతల్లో పశువులు జీవాలు మేకలు గొర్రెలు పడితే చనిపోతాయని ఆయన తెలిపారు.

ఇరిగేషన్ జేఈఈ ప్రసాద్ వివరణ

సప్లై ఛానల్ పరిశీలించి సప్లై ఛానల్ గండ్లు పెట్టిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని గండ్లు పూడ్చిస్తామని తెలియజేశారు.

భారత సేవారత్న అవార్డు అందుకొన్న తాటికొండ నవీన్

విశాలాంధ్ర-కొండాపురం : బెంగళూరులోని బి.ఆర్ అంబేద్కర్ సముదాయ భవనం నందు సోమల చాలారాజు ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమములో వివిధ రాష్ట్రాలలో నిస్వార్ధంగా సమాజానికి సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమములో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను దుశ్శాలువాతో సత్కరించి సర్టిఫికేట్ మరియు భారత సేవారత్న అవార్డు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా తాటికొండ నవీన్ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసినందుకు సోములరాజు ఫౌండేషన్ చైర్మన్ శివరాజుకి కృతజ్ఞతలు తెలిపారు . లైఫ్ లైన్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవాకార్యక్రమాలకు సహకరిస్తున్న లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులకు, రక్తదాతలకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తేలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రలకు చెందిన సమాజ సేవకులు, స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు, కళాకారులు పాల్గొన్నారు

పారిశుధ్యం మెరుగవ్వాలి- పల్లెలు మెరవాలి

- జిల్లాలో 17 నుంచి స్వచ్ఛతా హీ సేవ



విశాలాంధ్ర - కొండాపురం: కేంద్రం 2014 అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించింది. ఈ మిషన్ 10వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు 16 రోజులు పాటు స్వచ్ఛతా హీ సేవ నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆనంద్ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత అవగాహన ర్యాలీలు, మొక్కలు నాటడం విద్యార్థులకు పోటీలు, ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ, కాగితపు సంచుల వినియోగం పై అవగాహన, పారిశుధ్య కార్మికులను సత్కరించడం చేస్తారు. స్వచ్ఛత కార్యక్రమాలు ప్రారంభంలో ఒకటి రెండు రోజులు హడావిడి చేస్తున్న అధికారులు తర్వాత వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మొక్కుబడిగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, తడి, పొడి చెత్త సేకరణ జరగడం లేదని, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కవర్లు విచ్చలవిడిగా వినియోగిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదనేది ప్రజాభిప్రాయం. ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో అధికారులు పూర్తిస్థాయిలో ముందుకెళ్తేనే కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ పర్యటన

విశాలాంధ్ర- రాపూరు: రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మరియు ప్రభుత్వ అడ్వైజర్ విజయకుమార్ శనివారం రాపూరు మండలంలోని గండురుపల్లి మరియు తుమాయి గ్రామాలలో పర్యటించి ఏపిసిఎన్ ఎఫ్ ద్వారా జరు గుతున్న పలు కార్యక్రమాలను సందర్శించడమైనది అందులో భాగంగా మొదటగా గందురు పల్లి గ్రామంలో వెంకరెడ్డి నిమ్మ పొలంలో వేసిన ఏ గ్రేడ్ మోడల్ లో వివిధ కార్యక్రమాలలో పరిశీలించడం జరిగింది ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండిస్తున్న నిమ్మ పంటకు మరి యు కెమికల్ పంటకు తేడాను రై తులు చెప్పడమైనది నిమ్మ పంట లో వేసిన మునగ కంది మరియు ఇతర కూరగాయలు పంటలనుచూ సి హర్షం వ్యక్తం చేయడమైనది. తూ మాయి గ్రామంలో ప్రకృతి వ్యవసా య వనరుల కేంద్రంను సందర్శించి ఏమేమి కషాయాలు ఉన్నాయో ప రిశీలించడం జరిగింది. అంకయ్య ఏటిఎం మోడల్ సుధాకర్ నిమ్మలో వేసిన పమడ్స్ ను పరిశీలించడం జరిగింది ప్రకృతి వ్యవసాయం అనేది తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుందని భూమి సజీవంగా ఉంచడానికి వేసేపంటలు మరియు జీవామృతం ద్వారా సూక్ష్మజీవుల ను ఉత్తేజ పరచడం ద్వారా సూక్ష్మ జీవుల కదలిక వలన భూమి గుల్ల బారుతుందని తెలియజేయడం జరిగింది. ఈవిధంగా 365 రోజులు భూమి పచ్చగా ఉంచడం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుం ది అలాగే నీటి వినియోగం కూడాతగ్గ తుందని తెలియజేయడం జరిగిం ది.గందురుపల్లి లో మహిళ సంఘా లు ద్వారా ఏవిధంగా ప్రకృతి వ్యవ సాయాన్ని ముందుకు వెళ్తున్నారు, సామూహిక ఇన్పుట్ ప్రిపరేషన్, కిచెన్ గార్డెన్స్, మహిళా సంఘాల ద్వారా తీసుకునే లోన్స్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోజిల్లాస్థాయి జెడిఏ గ సత్యవాని,ఆత్మ పిడీ శివ నారా యణ,పోదలకూరు డివిసిఒన్ ఏడిఏ శివనాయక్,మండల అగ్రిక ల్చర్ ఆఫీసర్స్, మాలకొండయ్య, అడిషనల్ డిపిఎం మునిరత్నం, సు బ్బయ్యలు పాల్గొనడం జరిగింది.

సబ్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్‌అదాలత్

విశాలాంధ్ర-కావలి: ఈ లోక్ అదాలత్ లో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి యం.శోభ గారు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు, ఖర్చు కాలయాపన లేని అంతిమ తీర్పును, అలాగే ఇరు పార్టీల వారు సమ న్యాయం పొందవచ్చు అని ఆమె తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి యం.శోభ గారు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఇ. సుధాకర్ , అడిషనల్ జ్యుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ శ్రీ విక్రమ్ సింహ గారు కలిసి సివిల్, క్రిమినల్ కేసులు మరియు చెక్ బౌన్స్ కేసులు అన్ని కలిపి సుమారు 1438 కేసులు పరిష్కారం అయ్యాయని, అలాగే సుమారు రూ. 57,91,579రూపాయల నగదును పరిష్కరించారు అలాగే బ్యాంకు కేసులు పి యల్ సి. ద్వారా సుమారు 8లక్షల రూపాయలు రికవరీ చేశామని అని లోక్ అదాలత్ చైర్మన్ యం.శోభ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.పి.ముదుల కావలి న్యాయవాద సంఘ ప్రెసిడెంట్ కె.సురేంద్ర రెడ్డి, కారర్యదర్శి. యం.జయ ప్రకాష్ న్యాయ వాదులు ఎ.ప్రసాద్ రెడ్డి , జి.మాల్యాద్రి, , యస్ యక్స్ కెనడి, పి.వి.శివప్రసాద్ రెడ్డి, కలీం రోజ్దదార్ ,వై.వెంకటేశ్వర్లు, ప్రసన్న కుమార్ ఐ. సాయి ప్రసాద్, పి.వి.రమణారెడ్డి, యన్.యస్.కిరణ్, ,శ్రీ దేవి, జి.మనోరమ మరియు ఇతర జూనియర్ న్యాయ వాదులు, లోక్ అదాలత్ మెంబర్ మాలకొండారెడ్డి, పోలీసులు, కోర్థు సిబ్బంది, వివిధ బ్యాంకు వారు, కక్షిదారులు పాల్గొన్నారు.

మధుకి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం

విశాలాంధ్ర- కావలి: కావలి పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు, ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు కి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు లోని జక్కురు వద్ద ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సముదాయ భవనం నందు సోమలరాజు ఫౌండేషన్ 12 వ వార్షికోతత్సవం సందర్భంగా చైర్మన్ శివరాజు చేతుల మీదుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం అందుకోవడం జరిగింది. అవార్డు గ్రహీత దామ మధుసూదన రావు మాట్లాడుతూ మొదటిసారిగా కర్ణాటక రాష్ట్రంలో అవార్డుకు నన్ను ఎంపిక చేసి గౌరవ ప్రధమైన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుతో సత్కరించిన సోమలరాజు ఫౌండేషన్ చైర్మన్ శివరాజు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం తాను ప్రతితోజు నిరుపేదలకు, మతిస్థిమితం లేనివారికి, నిరాశ్రయులకు అన్నదానం చేస్తున్నందుకు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తునందుకు వచ్చింది అని తెలిపారు.

మనుబోలులో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడు ఏడు రోజులు పాటు పూజలు అందుకున్న తర్వాత శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిమజ్జోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాణాసంచా, విద్యుత్ దీపాలు, డీజే, తీన్మార్ బ్యాండ్, మంగళ వాయిద్యాలు, ప్రత్యేక వేషధారణలు ఆకర్షణగా నిలిచాయి. గణనాథుని ట్రాలీపై అందంగా పూల ఆర్చితో అలంకరించి యువకుల కోలహాల నృత్యాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్వామివారి 22 కేజీల లడ్డు వేలం పాటను అన్నాబత్తిన సురేష్ గౌడ్ 1లక్ష 1,111 రూపాయలకుదక్కించుకోగా, ఐదువేల రూపాయల విలువ గలిగిన నోట్ల మాలను ఎస్ వి జి ఎలక్ట్రికల్స్ యజమాని గుర్రం తరుణ్ 60 వేల రూపాయలకు దక్కించుకున్నారు. స్వామివారికి అలంకరించిన వెండి కాయిన్ ను మద్దాలి చరణ్ రాజ్ 42 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు. అదేవిధంగా స్వామివారికి ఏర్పాటుచేసిన మూడు కిలోల లడ్డును లక్కీ డ్రా లో ఓజిలి శ్రీనివాసులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన దాతలు అందరిని శాలువాతో కప్పి సన్మానించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజ కార్యక్రమాలు ప్రసాదాల పంపిణీ కి దాతలుగా ముంగర విజయభాస్కర్ రెడ్డి, విజయమ్మ దంపతులు వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి నిమజ్జనాన్ని తిలకించారు.

గుండెపోటుతో యువకుడు మృతి

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు నవాబు పేట స్థానికులు వెంకటగిరి లో తెలుగుగంగ కార్యాలయంలో పనిచెస్తున్న బేతన బోయిన ప్రసాద్ రాధమ్మ కుమారుడైన బేతన బోయిన ప్రవీణ్ బిటెక్ పూర్తి చెసిన ప్రవీణ్ టూరిజం పై మలేషియా కెళ్ళిడం జరిగిం ది ఈ నెల 9 వ తేది గుండే పోటుతో మృతి చెందాడన్న విషయం తెలి యడంతో తల్లి దండ్రులు,కుటుంభ సభ్యుల రోదన వర్ణనానిత మైనది స్నేహితులు, ఉత్సాహంగా వుండె ప్రవిణ్ కు గుండే పోటు రావడం అని దిగ్భ్రాంతి వ్యక్తం చెసారు. అన్ని .పార్మాలిటి లు ముగించి ఆదివారం ఉదయం రాపూరు కి ప్రవీణ్ మృతదేహం రావడం జరుగుతుందని ఉదయం 10 గంటలకు నవాబు పేటలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలియజేసారు.